# కానుక



చింతక్రింది ప్రసాదరావు

రమ తన బోయ్‌ఫ్రెండ్ గణపతిని కలుసుకొని "రేపు నా బర్త్‌డే! నీవు సాయంత్రం అయిదింటికల్లా ఫంక్షన్‌కి తప్పక రావాలి మర్చిపోవుగా?" అంది.

"మర్చిపోతమే! వచ్చేటప్పుడు నీకో మంచి కానుక కూడా తెస్తాను. అదేమిటో చెప్పుకో" అన్నాడు గణపతి.

"వూ...." కొంచెం సేపు ఆలోచించి "ఊహూ! నువ్వే చెప్పుకో" అనేసింది రమ.

"రేపటికి నీకు ఎన్నో సంవత్సరం వస్తుందో అన్ని గులాబి పూలతో పుష్ప గుచ్ఛం తయారు చేయించి నీకు కానుకగా ఇస్తాను. ఎలాగుంది మనైడియా?" కొశ్చన్ మార్కు ముఖంపెట్టి గర్వంగా చూశాడు గణపతి రమవైపు.

"చాలా బాగుంది. ఇది నిజంగా కొత్త రకం కానుకే" ఎంతో సంతోషంతోపొంగి పోతూ అంది రమ.

తన ఇంటి దగ్గరేవున్న ఒక పూల కొట్టులో ఇరవై గులాబీలతో అందమైన చెండును తయారు చేసి రెడీగా వుంచమని ఆర్డరిచ్చేశాడు గణపతి.

కుర్రాడు చెండు కడుతుండగా ఆకొట్టు యజమానివచ్చి "అబ్బాయ్! ఆయన మనకు బాగా తెలిసినాయన. అప్పుడప్పుడూ పూలు పట్టుకెళ్తుంటారు. ఓ అయిదారు పూలు ఎక్కువేసి చెండు బాగాకట్టు" అన్నాడు. కుర్రాడు అలాగే చేశాడు.

* * *

మర్నాడు సాయంత్రం అయిదు గంటలకు గణపతి టిప్‌టాప్‌గా తయారై. అర్జెంటు పనొకటి తగలటం వల్ల టిప్‌టాప్‌గా తయారై పూలచెండును ఎంతో నాజూగ్గా పట్టుకొని ప్రేమ ఒలకబోస్తూ రమకు అందించి థ్యాంక్స్ చెప్పించుకొని సారీ చెప్పేసి అర్జెంటు పనికి చెక్కేశాడు.

గణపతి తీసుకురాబోయే కానుక గురించి విశేషంగా తన స్నేహితురాళ్ళకు పబ్లిసిటీ చేసిన రమ ఆ చెండు నుండి ఒక్కొక్క గులాబీ తీసి పళ్ళెంలో వేస్తూ గట్టిగా లెక్కబెడ్తోంది. స్నేహితురాళ్ళు ఆమెతో శృతి కలిపారు. ఒకటి.... రెండు.... మూడు..... ఇరవై ఆరుకువచ్చింది ఆ సంఖ్య. స్నేహితురాళ్ళందరూ ఘొల్లున నవ్వారు. రమ అవమానంతో కుంచించుకుపోయింది.

* * *

ఆ నాటి నుండి రమ తనతో ఎందుకు మాట్లాడడంలే ఇంతవరకూ అర్థం కాలేదు గణపతికి.


విద్యుచ్ఛక్తి సరఫరాకు తగిన సాధనము

ఏవన్‌ప్లాస్ట్®

రిజిడ్ పి.వి.సి. కాండ్యూట్ పైపులు.
16 మి.మి నుండి
63 మి.మి. వరకు లభిస్తాయ.



MAP/A1/4484·TEL

IS : 2509

ఏ వన్ ఇండస్ట్రీస్

ఇ7/1 యూనిటి బిల్డింగ్స్ బెంగళూరు 560002 ఫోన్: 225283/224801